క్లుప్తంగా

ఆర్‌డబ్ల్యూఎస్ జేఈగా ఫాతిమా



కూడేరు: మండల ఆర్‌డబ్ల్యూఎస్ జేఈగా ఫాతిమా శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఈమె ఇక్కడ జేఈగా విధులు నిర్వర్తిస్తూ డిప్యూటేషన్‌పై జిల్లాకేంద్రం అనంతపురంలోని ఆర్‌డబ్ల్యూఎస్ ప్రధాన కార్యాలయానికి వెళ్లారు. ఆమె స్థానంలో కణేకల్ జేఈ శ్రీనివాసులు ఇన్‌చార్జ్ జేఈగా ఇంతవరకూ పనిచేస్తూ వచ్చారు. డిప్యూటేషన్ రద్దు చేయడంతో ఫాతిమా తిరిగి మండలానికి వచ్చారు. పంచాయతీ కార్యదర్శులు, ప్రజల సహకారంతో సిబ్బందిని సమన్వయం చేసుకొని గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపడతానని ఆమె తెలిపారు.

నేడు కల్యాణోత్సవం

కూడేరు: మండలంలోని అంతరగంగలో ఉన్న లక్ష్మీ చెన్నకేశవ ఆలయంలో శనివారం వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని లక్ష్మీ చెన్నకేశవ దేవతామూర్తులకు కల్యాణోత్సవం నిర్వహిస్తామని కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు శుక్రవారం తెలిపారు. అలాగే అన్నదానం చేస్తామన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కల్యాణోత్సవం జయప్రదం చేయాలని వారు కోరారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న దృశ్యం

కూడేరు: మండలంలోని శివరాంపేటలో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ నాగమ్మ శుక్రవారం భూమిపూజ చేసి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ రూ.4 లక్షలతో రోడ్డును ఏర్పాటు చేస్తున్నామన్నారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అధికారం చేపట్టాక గ్రామీణ ప్రాంత రోడ్లకు మహర్దశ వచ్చిందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి, ట్రేడ్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి మంజునాథ్ రెడ్డి, నాయకులు క్రిష్టప్ప, నరేష్, రామన్న, రమేష్ నాయక్, ఎర్రిస్వామి , శంకరయ్య, రవి, రాజశేఖర్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

చెకుముకి టెస్ట్‌లో ప్రతిభ



విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న జేవీవీ నాయకులు

ఉరవకొండ: స్థానిక ప్రభుత్వ ఎస్కే ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్టు పోటీలు శుక్రవారం నిర్వహించారు. మండల స్థాయి పరీక్షలకు 9 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులు, 4 ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు హాజరయ్యారు. ఉరవకొండ ప్రభుత్వ జడ్పీ ఉన్నత పాఠశాల ప్రథమ స్థానం, రెండో స్థానంలో చిన్నముష్టూరు ప్రభుత్వ మోడల్ స్కూల్, మూడో స్థానంలో ఉరవకొండ ప్రభుత్వ ఎస్కే ఉన్నత పాఠశాల, నాల్గవ స్థానంలో మోపిడి జెడ్పీహెచ్ఎస్ స్కూల్, ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించి ఉరవకొండ వివేకానంద ఇంగ్లీషు మీడియం హైస్కూల్ ప్రథమస్థానం, ఏవీఆర్ స్కూల్ రెండో స్థానం, ఉషోదయ స్కూల్ మూడో స్థానంలో నిలిచాయి. విజేతలకు జేవీవీ మండల కన్వీనర్ తాటికొండ వెంకట్ ప్రోత్సాహక బహుమతులు అందించారు.

క్రీడలతో మానసికోల్లాసం



బొమ్మనహాళ్ మండలం గోవిందవాడలో బ్యాటింగ్ చేస్తున్న కాపు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి

బొమ్మనహాళ్/కణేకల్లు: మానసికోల్లాసం కోసం క్రీడలు చాలా అవసరమని వైఎస్సార్‌సీపీ యువజన నాయకుడు కాపు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బొమ్మనహాళ్ మండలంలోని గోవిందవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో శుక్రవారం ఆర్‌వైఎస్ఎల్-3 (రాయదుర్గం యూత్ స్పోర్ట్స్ లీగ్) క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, క్రీడాకారులు రెండింటినీ సమానంగా స్వీకరించాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినంతో పాటు సంక్రాంతి సందర్భంగా పోటీలను ఏర్పాటు చేశామన్నారు. బొమ్మనహాళ్ మండల వ్యాప్తంగా 24 టీములు వచ్చాయన్నారు. ర్యక్రమంలో జెడ్పీటీసీ లోకేష్, వైస్ ఎంపీపీ మనోహర్‌రెడ్డి, వైస్ సర్పంచ్ తిప్పేస్వామి, నాయకులు వీరన్నగౌడ్, గాదిలింగ, రాముడు, సుధాకర్, నాగరాజు, ఆంజి, వన్నూరుస్వామి, రాజశేఖర్, ధను తదితరులు పాల్గొన్నారు. అలాగే కణేకల్లు జెడ్పీ హైస్కూల్ మైదానంలో ఆర్‌వైఎస్ఎల్ క్రికెట్ టోర్నమెంటును ప్రవీణ్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆలూరు చిక్కణ్ణ, పట్టణ కన్వీనర్ టీ కేశవరెడ్డి, తుంబిగనూరు సర్పంచు ఫణీంద్ర, మండల జేసీఎస్ కన్వీనర్ హనుమంతరావు, నాయకులు జక్కలవడికి రమేష్, సాదత్ తదితరులు పాల్గొన్నారు.

నేడు వైకుంఠ ఏకాదశి

- ముస్తాబైన ఆలయాలు
- ఉత్తరద్వార దర్శనానికి ఏర్పాట్లు పూర్తి

రాయదుర్గం: రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లోని ఆలయాలు వైకుంఠ ఏకాదశి వేడుకలకు ముస్తాబయ్యాయి. రాయదుర్గం పట్టణంలోని కోటలో వెలసి ప్రసన్న వెంకటరమణుడి ఆలయంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. శనివారం వేకువజాము నుంచే వేలాదిగా తరలి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా ఈఓ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో బారికేడ్లు, ఉత్తరద్వారం, ప్రసాద కౌంటర్ల ఏర్పాటు చేశారు. మునుపెన్నడూ లేని విధంగా తొలిసారి వేంకటేశ్వరుడు మత్స్య ఆకారంలో దర్శనమివ్వనున్నారు.

బొమ్మనహాళ్: వైకుంఠ ఏకాదశికి ఆలయాలన్నీ ముస్తాబయ్యాయి. అర్చకులు, కమిటీ సభ్యులు శుక్రవారం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. బొమ్మనహాళ్‌లో వేంకటేశ్వరస్వామి ఆలయం, పాండురంగస్వామి ఆలయం, సత్యనారాయణస్వామి ఆలయం, ఉంతకల్లులో రుక్మిణీ పాండురంగస్వామి, నేమకల్లు ఆంజనేయస్వామి ఆలయాల్లో శనివారం వైకుంఠ ఏకాదశి పూజలు నిర్వహించనున్నారు.

బెళుగుప్ప: మండలంలోని పలు ఆలయాల్లో శనివారం ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని వైకుంఠ ద్వార దర్శనానికి ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. శ్రీరంగాపురంలోని శ్రీరంగనాథ స్వామిని దర్శించుకునేందుకు ఉత్తర ద్వారంలో భక్తులు ప్రవేశించేందుకు ఏర్పాట్లు చేశారు. బూదిగుమ్మలో పద్మావతి వేంకటేశ్వరస్వామి దేవాలయం, బెళుగుప్పలోని వేంకటేశ్వరస్వామి దేవాలయంలోనూ పూజలు నిర్వహించనున్నారు.

వజ్రకరూరు: మండలకేంద్రంలోని జనార్దన వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం లక్షదీపారాధన, ముక్కోటి ఏకాదశి వేడుకలు నిర్వహించనున్నట్లు ఈఓ అంగదాల క్రిష్ణయ్య తెలిపారు. ఆయన శుక్రవారం ఆలయానికి చేరుకుని ఏర్పాట్లను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ శనివారం దేవదాయ శాఖ ఆధ్వర్యంలో లక్ష దీపారాధన, ముక్కోటి ఏకాదశి వేడుకలు నిర్వహిస్తామన్నారు. అనంతరం స్వామి,అమ్మవారి పల్లకి, గ్రామోత్సవం ఉంటుందన్నారు. సాయంత్రం 6 గంటలకు లక్ష దీపోత్సవం నిర్వహిస్తామని, భక్తులు హాజరు కావాలన్నారు.



బెళుగుప్ప: శ్రీరంగాపురంలోని రంగనాథస్వామి మూలవిరాట్



రాయదుర్గం: మత్స్య ఆకారంలో ప్రసన్న వేంకటేశ్వరుడు



వజ్రకరూరు: జనార్దన వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని, ముస్తాబు చేసిన దృశ్యం



బెళుగుప్ప: శ్రీరంగాపురం రంగనాథస్వామి ఆలయం వద్ద ఏర్పాట్లు చేసిన దృశ్యం



రాయదుర్గం: ఉత్తర ద్వార దర్శనానికి ఏర్పాట్లు చేసిన నిర్వాహకులు

'ఆడుదాం ఆంధ్రా' జయప్రదం చేయాలి



కూడేరు: మానవహారం నిర్వహించిన విద్యార్థులు, ఎంపీడీఓ, పీఈటీలు



బ్రహ్మసముద్రం : క్రీడా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ దాసానాయక్

కూడేరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎంపీడీఓ ఎంకే బాషా కోరారు. శుక్రవారం కూడేరు హైస్కూల్ విద్యార్థులతో కలసి అధికారులు ఎంపీడీఓ కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 26 నుంచి ఫిబ్రవరి 10 వరకూ క్రీడా పోటీలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దేవా, ఎంఈఓ చంద్రశేఖర్, పీడీలు అక్కులప్ప, అంజనాబాయి, నరసింహులు, రుక్మిణి, రిజ్వాన , పంచాయతీ కార్యదర్శి రఘు తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం: మండల కేంద్రంలో ఈనెల 26న నిర్వహించనున్న ఆడుదాం ఆంధ్రా పోటీలకు సంబంధించి క్రీడా మైదానం ఏర్పాట్లను ఎంపీడీఓ దాసానాయక్ శుక్రవారం పరిశీలించారు. ఏఓ నంద కిశోర్, పంచాయతీ కార్యదర్శి మురళి , సిబ్బంది అచ్యూతనంద తదితరులు పాల్గొన్నారు.

రూ.1.46 లక్షల రికవరీ



ప్రజావేదికలో వివరాలను వెల్లడిస్తున్న డీఆర్పీలు

కణేకల్లు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో శుక్రవారం సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. డ్వామా పీడీ వేణుగోపాల్‌రెడ్డి, పీఓ సుధాకర్ రెడ్డి, ఎస్ఆర్‌పీ వెంకటేష్‌నాయక్, క్వాలిటీ కంట్రోల్ అధికారి క్రిష్ణమోహన్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఏపీఓ సుధాకర్‌ల సమక్షంలతో డీఆర్పీలు సామాజిక తనిఖీలో వెలుగు చూసిన పొరబాట్లు, తప్పిదాలు, దుర్వినియోగాలను వెల్లడించారు. మండలంలో 2022 ఏప్రిల్ నుంచి 2023 మార్చి వరకూ జరిగిన పనులకు సంబంధించి ఉపాధి హామీలో రూ.33,194, పంచాయతీరాజ్ శాఖ పరిధిలో రూ.1,13,620 రికవరీ చేయాలని పీడీ ఆదేశించారు. 10 గ్రామ పంచాయితీల్లో మస్టర్‌ల నిర్వహణ సక్రమంగా లేక పోవడంతో పలువురు ఫీల్డ్ అసిస్టెంట్లకు రూ.16 వేలు జరిమానా విధించి వివరణ ఇవ్వాలని ఆదేశించారు. ఉపాధి పనులు చేసిన ప్రదేశాల్లో నేమ్‌బోర్డులు తప్పని సరిగా పెట్టాలని అధికారులు సూచించారు. సర్పంచుల సమక్షంలో ఉపాధి పనులను గుర్తించాలన్నారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు సోమన్నగౌడ్, నరసింహాచారి, హరి, ఆదినారాయణ, ఈసీ రమణ, పీఆర్ జేఈ చెంచయ్య తదితరులు పాల్గొన్నారు.

గైర్హాజరైన అధికారులపై చర్యలు



మాట్లాడుతున్న ఎంపీపీ తిమ్మరాజమ్మ

కంబదూరు: ప్రజా సమస్యలు చర్చించకుండా సమావేశానికి డుమ్మా కొడుతున్న అధికారులకు షోకాజ్ నోటీసులిచ్చి చర్యలు తీసుకోవాలని ఎంపీపీ తిమ్మరాజమ్మ, వైస్ ఎంపీపీ భీమేష్ కోరారు.శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలను అధికారులు వివరించారు. అయితే చాలా మంది ప్రధాన శాఖల అధికారులు సమావేశానికి గైర్హాజరు కావడంతో సభ్యులు ఆగ్రహించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే రబీ సీజన్ కావడంతో ఆర్‌బీకేల్లో రైతులకు అవసరమైన అన్ని రకాల ఎరువులను అందుబాటులో ఉంచాలన్నారు.ఈ-క్రాప్ బుకింగ్ పారదర్శకంగా చేపట్టి రైతులకు మేలు జరిగేలా చూడాలన్నారు.అంగన్‌వాడీల్లో జరుగుతున్న నాడు-నేడు పనులు వేగంగా పూర్తి చేయాలని, జగనన్న పక్కా గృహాలను త్వరతగతిన పూర్తయ్యేలా సంబంధిత అధికారులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సుధాకర్ రాజు, డిప్యూటీ తహసీల్దార్ నారాయణస్వామి, సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమయం వృథా చేయకుండా చదువుకోండి



మాట్లాడుతున్న డీడీ ఖుష్బూ కొఠారి

కళ్యాణదుర్గం రూరల్: విద్యార్థులు సమయం వృథా చేయకుండా బాగా చదవుకోవాలని డీడీ ఖుష్బూ సూచించారు. పట్టణంలోని బీసీ హాస్టల్‌లో శుక్రవారం డివిజన్‌స్థాయి పదో తరగతి విద్యార్థులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతస్థాయికి చేరుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు డీడీ ఉచితంగా ప్యాడ్లు, కంబాక్సులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏబీసీడబ్ల్యూఓ గంగాద్రి, ఎంఈఓ శ్రీధర్, తిప్పేస్వామి, వార్డెన్లు అశ్వర్థ, సురాంజనేయులు, అరుణకుమారి, పద్మావతి, రాజశేఖర్ నాయుడు, కుళ్లాయిస్వామి, చిత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వెల్ఫేర్ ఆఫీసర్ దామోదర్‌రెడ్డి

విద్యార్థులు ఉన్నతస్థాయికి చేరుకోవాలి

బ్రహ్మసముద్రం: వసతి గృహాల్లో చదువుకునే విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతస్థాయికి చేరుకోవాలని అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ దామోదర్‌రెడ్డి సూచించారు. శుక్రవారం ఉదయం మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని ఆయన తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను వినియోగించుకుని కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలన్నారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో వార్డెన్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



మాట్లాడుతున్న ఏపీఈడబ్ల్యూఐడీసీ డీఈ పీవీ రమణారెడ్డి

రాయదుర్గం రూరల్/ఉరవకొండ/బెళుగుప్ప: మానవ జీవితంలో గణిత శాస్త్రం ఎంతో ప్రాముఖ్యమైనదని అనంతపురం ఏపీఈడబ్ల్యూఐడీసీ డీఈ పీవీ రమణారెడ్డి అన్నారు. స్థానిక కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణితశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ రఘురామమూర్తి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన జాతీయ గణిత శాస్త్ర దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ జీవిత చరిత్ర విద్యార్థులకు ఆదర్శనీయమన్నారు. వైస్ ప్రిన్సిపాల్ రవికుమార్, జీత శాస్త్ర అధ్యాపకుడు గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు. అలాగే ఉరవకొండలోని శివరామిరెడ్డి కాలనీలోని ఉన్న ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పేరెంట్స్ కమిటీ సభ్యుడు రాజేష్, ప్రిన్సిపాల్ సునీత, ఉపాధ్యాయినులు, గ్రంథాలయాధికారి కుళ్లాయమ్మ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా బెళుగుప్ప మండలంలోని పలు పాఠశాలల్లో జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



వేడుకల్లో పాల్గొన్న జడ్జి శైలజ, విద్యార్థులు

కళ్యాణదుర్గం రూరల్: పట్టణంలోని గోల్డెన్ బెల్స్ ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపాల్ ఫాదర్ జిన్స్ అధ్యక్షతన శుక్రవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా సత్యసాయి జిల్లా జడ్జి శైలజా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏసు ప్రభువు జననానికి సంబంధించిన నాటిక, కూచిపూడి నృత్యం వివిధ రకాల డ్యాన్సులు ప్రదర్శించారు. అలాగే స్థానిక వివేకానంద స్కూల్లో గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో న్యాయవాది తిప్పేస్వామి, ఎంఈఓలు శ్రీధర్, ఓబులపతి, హెడ్‌మాస్టర్ తిప్పేస్వామి, అడ్మినిస్టేట్ ఫాదర్ జనార్దన్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

కాలవవి చిల్లర రాజకీయాలు

రాయదుర్గం: టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యుడు కాలవ శ్రీనివాసులు చిల్లర రాజకీయాలకు కేరాఫ్‌గా మారడని రాయదుర్గం ఎంపీపీ సోదరుడు, వైఎస్సార్‌సీపీ నాయకుడు బోర్‌వెల్ నాగిరెడ్డి ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. హంపారెడ్డి అనే వ్యక్తి విప్ కాపు రామచంద్రారెడ్డికి బంధువైనప్పటికీ.. 2014, 2019 ఎన్నికల్లో వ్యతిరేకంగా ప్రచారం చేశారు. కాపు ఓడిపోతాడని, కాలువ గెలుస్తాడంటూ ఆయతోపాటు భార్య కూడా దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. వీరి వెనుక నక్కలా చేరి కుటుంబ సభ్యుల్లో విభేదాలు సృష్టిస్తోంది మురికి కాలువేనని శుక్రవారం జరిగిన ఓ ఘటనలో బహిర్గతమైందన్నారు. కాపు సమాచారం తస్కరించేలా కాలవ చీకటి కోణం నడిపారని ధ్వజమెత్తారు. మానవత్వం లేని కాలవకు త్వరలో ప్రజలే రాజకీయ సమాధి కట్టబోతున్నారన్నారు. శిఖండి రాజకీయాలు మానుకోవాలని హెచ్చరించారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

రాయదుర్గంటౌన్: పట్టణంలోని పైతోట ఏరియాలో రహదారిపై శుక్రవారం జరిగిన ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. బ్రహ్మసముద్రం మండలం చలిమేపల్లికి చెందిన యువకులు రాఘవేంద్ర, హనుమేష్, హనుమంతు ద్విచక్రవాహనంపై పైతోట గాలిమారెమ్మ ఆలయం వద్ద జరిగిన ఓ శుభకార్యానికి హాజరయ్యారు. తిరిగి స్వగ్రామానికి వెళ్తూ పైతోట కామయ్య తోట వద్ద బెంగళూరు నుంచి రాయదుర్గం వైపు వస్తున్న ఓ కర్ణాటక ఆర్టీసీ బస్సు ఢీ కొనడంతో ప్రమాదం జరిగినట్లు బాధితులు పేర్కొంటున్నారు. క్షతగాత్రులను స్థానికులు రాయదుర్గం ప్రభుత్వాస్పత్రికి చికిత్స కోసం తరలించారు. రాఘవేంద్రను మెరుగైన వైద్యం కోసం అనంతపురానికి సిఫార్సు చేశారు. కాగా బస్సు డ్రైవర్ లింగరాజు, కండక్టర్ యంకోబా మాట్లాడుతూ బస్సును ఢీకొని ప్రమాదం జరగలేదని, ద్విచక్రవాహనం అదుపుతప్పి వారే కిందపడినట్లు తెలిపారు. ఘటనపై రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

ఎమ్మెల్సీ సతీమణి ఉమాదేవికి ఘన నివాళి

- కొనకొండ్లలో వైకుంఠ సమారాధన

వజ్రకరూరు: శాసనమండలి సభ్యుడు, ప్రివిలైజ్ కమిటీ చైర్మన్ వై.శివరామిరెడ్డి సతీమణి వై.ఉమాదేవి(ఉమాదేవమ్మ)కు కుటుంబసభ్యులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, వివిధ పార్టీల నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఆమె అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఈ నెల 7న మృతిచెందిన విషయం తెలిసిందే శుక్రవారం మండలంలోని కొనకొండ్ల గ్రామంలో వైకుంఠ సమారాధన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమాదేవి చిత్రపటానికి ఆమె భర్త ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, కుమారుడు వై.భీమిరెడ్డి, కుమార్తె వై.కీర్తిరెడ్డి, గుంతకల్లు, ఆదోని, మంత్రాలయం ఎమ్మెల్యేలు వెంకట్రామిరెడ్డి, సాయిప్రసాద్‌రెడ్డి, బాలనాగిరెడ్డి, టీటీడీ బోర్డు సభ్యుడు వై.సీతారామిరెడ్డి తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే ఎమ్మెల్యేలు అనంత వెంకట్రామిరెడ్డి, కాపు రామచంద్రారెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గిరిజమ్మ, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, జిల్లా నాయకులు మధుసూదన్‌రెడ్డి, ఆత్మారామిరెడ్డి, పామిడి వీరా, వజ్ర భాస్కర్‌రెడ్డి, మహిళా విభాగం రాష్ట్రకార్యదర్శి పేరం స్వర్ణలత, కుమ్మర శాలివాహన సంఘం మాజీ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, ఉరవకొండ వైస్ ఎంపీపీ శ్రీనాథ్‌రెడ్డి, ఉరవకొండ, గుంతకల్లు నియోజకవర్గాల ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు ఉమాదేవి చిత్రపటం వద్ద నివాళులర్పించి, ఎమ్మెల్సీ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇదిలా ఉండగా శ్రీశైలం దేవస్థానానికి చెందిన అర్చకులు ఎమ్మెల్సీ కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు.



కొనకొండ్లలో ఉమాదేవి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఆమె భర్త ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, కుమారుడు వై.భీమిరెడ్డి, ఎమ్మెల్యేలు అనంత వెంకట్రామిరెడ్డి, కాపు రామచంద్రారెడ్డి

వైభవంగా దర్గాహొన్నూరు స్వామి ఉరుసు



అలంకరణలో స్వామి

వజ్రకరూరు: మండలంలోని చాబాలలో దర్గాహొన్నూరుస్వామి ఉరుసు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామికి ప్రత్యేక పూజలు చేపట్టారు. రాత్రి కరె నాగప్ప ఇంటి నుంచి ఊరేగింపుగా గంధాన్ని దర్గాకు చేర్చే కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేడుకలకు చూడటానికి భక్తులు భారీగా తరలివచ్చారు. శనివారం స్వామి ఉరుసు వేడుకలు నిర్వహించనున్నారు. అదేరోజు రాత్రి 9 గంటలకు పంచ రత్నాల నాటక ప్రదర్శన ఉంటుందని గ్రామస్తులు తెలిపారు.

హుండీలో కానుకల లెక్కింపు

కళ్యాణదుర్గం రూరల్: పట్టణ పరిధిలోని అక్కమాంబ ఆలయంలో శుక్రవారం దేవదాయశాఖ, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో హుండీలో కానుకలను లెక్కించారు, మొత్తం రూ.1,63,600 నగదు ఉన్నట్లు ఆలయ చైర్మన్ రాము తెలిపారు. నగదు మొత్తం ఆలయ కమిటీ అకౌంట్‌లో జమ చేశారు. కార్యక్రమంలో ఎండోమెంట్ ఈసీ బాబు, మండల ఇన్‌చార్జ్ దాస్, ఆలయ వైస్ చైర్మెన్ నాగిరెడ్డి, మాజీ చైర్మన్ కిరిటి, రమేష్, కురాకుల తోట, దేవదులకొండ, ఒంటిమిద్ది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

సరుకులు సక్రమంగా అందించండి

కూడేరు: రేషన్ కార్డుదారులందరికీ సరుకులు సక్రమంగా అందజేసి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని సీఎస్‌డీటీ లక్ష్మీదేవి సూచించారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రేషన్ సరుకుల పంపిణీపై డీలర్లతో ఆమె సమీక్షించారు. కార్డుదారులకు అందుబాటులో ఉండి 15వ తేదీ వరకు సరుకులు పంపిణీ చేయాలన్నారు. తూకాల్లో తేడాలు లేకుండా చూసుకోవాలన్నారు. కార్డుదారుల నుంచి ఫిర్యాలొస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రుణాలు సకాలంలో చెల్లించాలి

గుమ్మఘట్ట: రుణాలను కాలంలో సక్రమంగా చెల్లించాలని ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ వై.వెంకటరామయ్యనాయుడు సూచించారు. మండలంలోని కె.పి.దొడ్డి గ్రామంలో శుక్రవారం అన్నదాత అవుట్ రీచ్ దివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కొత్త పంట రుణాలు, క్రాప్ రెన్యువల్, అగ్రి, ముద్ర రుణాలను అందజేస్తామన్నారు. కార్యక్రమంలోఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్ మృత్యుంజయ, ఫీల్డ్ ఆఫీసర్ ఫణిరాజ్, ఎస్‌బీఐ రూరల్ ఆఫీసఎర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

అందరికీ పౌష్టికాహారం

బ్రహ్మసముద్రం: గర్భిణులు, బాలింతలు, పిల్లలందరికీ పౌష్టికాహారం అందజేస్తామని కళ్యాణదుర్గం సీడీపీఓ లక్ష్మీ ప్రసన్న అన్నారు. శుక్రవారం మండలంలోని పిల్లలపల్లిలో గర్భిణులు, బాలింతలకు రెండో విడత పౌష్టికాహారం, వైఎస్సార్ పోషకాహార కిట్లు, ఇంటికే రేషన్ సరుకులను పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ అంగన్ వాడీ సిబ్బంది సమ్మెచేస్తున్నా.. అంతరాయం లేకండా పౌష్టికాహారం పంపిణీ చేస్తున్నామన్నారు. సూపర్‌వైజర్ ఖాసీంబీ, పంచాయతీ కార్యదర్శి కవిత పాల్గొన్నారు.

వికసిత్ సంకల్ప యాత్ర

కళ్యాణదుర్గం రూరల్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలోని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం వికసిత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ అధికారులు శ్రీధర్ రవి శంకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైస్ పిన్సిపాల్ శేషయ్య, సూర్యనాగిరెడ్డి, అధ్యాపకులు శశికిరణ్, శ్యాంప్రసాద్, హరిచంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలతో అనర్థాలు

శెట్టూరు: బాల్య వివాహాలతో అనేక అనర్థాలు చోటుచేసుకుంటాయని ఐసీడీఎస్ సీడీపీఓ వనజాక్కమ్మ, ఆర్డీటీ రీజనల్ డైరెక్టర్ సుబ్బారావు అన్నారు. శుక్రవారం మండలంలోని బచ్చేహళ్లి ఉన్నత పాఠశాలలో బాలల హక్కులు- పరిరక్షణ అందరి బాధ్యత అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు, బాలల చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఈఓ వాణీదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.